


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

సోమవారం | 15 సెప్టెంబర్ 2025


# బ్రేక్ ద రూల్స్

## - కడపలో బేరం... సిద్ధవటంలో నేరం



- సిద్ధవటం తాహసిల్దార్ ఇష్టారాజ్యం,,
- అధికారపార్టీ నాయకులపై పనిగట్టుకుని వేధింపులు
- నిబంధనలు గాలికొదిలేసి వివాదాలు రేకెత్తిస్తున్న వైనం
- నచ్చిన వారికి రెడ్ కార్పెట్ -నచ్చని వారికి రెడ్ ఫ్లాగ్,,,






ప్రభుత్వ ఉద్యోగి అంటే అందరికీ సమానంగా తప్పు చేస్తే ఎవరికైనా ఒకే విధంగా చర్యలు తీసుకునేలా ఉండాలి. కానీ సిద్ధవటం మండలం రెవెన్యూ అధికారుల తీరు




అంతా నా ఇష్టం అనేలా తయారై, వ్యక్తిగత కక్షలకు వ్యక్తిగత వేధింపులకు వేదికగా మారి, తమకు అనుకూలంగా ఉన్నవారికి మేలు చేసేలా వ్యవహారాలు నడుస్తున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. అది ఎంతలా అంటే గతంలో కొందరు రైతులకు అధికారులు ఇచ్చిన ఆదేశాలు కూడా తప్పు అనేలా, ఉన్న వాటిని కూడా లేదు అని రిపోర్టు రాసేలా, ఎవరో ఫిర్యాదు చేశారని పదేపదే నోటీసులు ఇస్తూ తెలుగుదేశం కార్యకర్తలను ఇబ్బంది పెట్టేలా రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా సిద్ధవటం తాహసిల్దార్, ఆర్ఐ అయితే ఒక నియంతలా వ్యవహరిస్తూ ముందు అధికారులు ఇచ్చిన రికార్డులను కూడా లెక్కచేయకుండా తమకు అనుకూలంగా ఉన్నవారికి పెద్ద ఎత్తున తమకు అనుకూలంగా ఉన్న వారికి దోచు పెట్టేందుకు తెలుగుదేశం కార్యకర్తల గొంతు నొక్కుతున్నారని పలువురు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2లో



## రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో జగన్ ఫోటో

### -చైర్మన్ చాంబర్లో నేటికీ మాజీ ముఖ్యమంత్రి ఫోటో

### -నిబంధనలు గాలికి



**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాలలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు కానీ, సచివాలయాలపై ఆయన చిత్రపటాలు కానీ ఉండకూడదని చాలా వరకు లేకుండానే ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్లో నేటికీ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండడంపై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఎందుకంటే రాజంపేట మున్సిపల్ చైర్మన్ వైసిపి అయినా ఆయన చాంబర్ ప్రభుత్వ కార్యాలయం అయిన మున్సిపల్ కార్యాలయంలో ఉండడంతో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. చైర్మన్ యొక్క ప్రైవేటు కార్యాలయంలో కానీ,

మిగతా 2లో

## అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పని చేయడం

# అదృష్టంగా భావిస్తా

### -జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనల ప్రకారం ప్రణాళిక బద్ధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పని చేయడం అదృష్టంగా భావిస్తానని జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.





ఆదివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబర్లో వేద పండితుల ఆశీర్వచనాల అనంతరం ఉదయం 11:30 గంటలకు నిశాంత్ కుమార్ అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014

మిగతా 3లో

# రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో జగన్ ఫోటో

(మొదటి పేజీ తరువాయి)ఆయనకు సంబంధించిన కార్యాలయంలో వైసీపీ అధినేత ఫోటో ఉంటే అభ్యంతరాలు వ్యక్తం అయ్యేవి కావు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్ లో జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండడం పట్ల ఇది నిబంధనల ఉల్లంఘనే అని పలువురు తెలియజేస్తున్నారు. వైసీపీ మున్సిపల్ చైర్మన్ కు ఆయన అధినేత అయిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వానికి చెందిన భవనాలలో మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు ఉంచకూడదని, ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలలో మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించాలని పలువురు తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాలలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉండటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కొందరు కోర్టు మెట్లు ఎక్కడాన్ని ఉదాహరిస్తూ అధికారంలో ఉన్న డిప్యూటీ సీఎం ఫోటోలు ఉండేందుకే అభ్యంతరాలు వ్యక్తం అవుతుంటే మరి మాజీ సీఎం ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలా కొనసాగిస్తారని, వెంటనే మున్సిపల్ కమీషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదా మున్సిపల్ చైర్మన్ స్వచ్ఛందంగా మాజీ ముఖ్యమంత్రి ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న తమ ఛాంబర్ లో తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మరి చూడాలి పవన్ కళ్యాణ్ ఫోటోలు పై అభ్యంతరం చేస్తున్న నాయకులు మరి నేటికీ ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఫోటోపై స్పందిస్తారో లేదో,,,



# బ్రేక్ ద రూల్స్



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**

సిద్ధవటం తహసీల్దారు మండల మెజిస్ట్రేట్ హోదాలో సమస్యలు పరిష్కరించాల్సిం దిపోయి సరికొత్త సమస్యలు సృష్టిస్తుండటం చూసి ప్రజలు అవాక్కవుతున్నారు. ప్రత్యేకించి అధికారపార్టీ నాయకులు, సానుభూతి పరులపై పనిగట్టుకుని దాదాగిరీ చేస్తుండటం చూసి రెవెన్యూ సిబ్బంది సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. వీటన్నింటికీ మూలం కడపలో బేరం కుదుర్చుకోకపోవడమేనని ఆయన బాధితులు ఆరోపిస్తున్నారు. వైఎస్సార్సీపీ హయాంలోనే అధికారులు ఇచ్చిన రిపోర్టులను, ఫైళ్లకు కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, తమ పార్టీ అధికారంలో ఉండి కూడా తమకు ఈ దుస్థితి ఏంటని టీడీపీ శ్రేణులు విచారం వ్యక్తం చేస్తున్నాయి. తన ఆదాయం కోసం తమ భూములను సైతం వివాదాల్లోకి నెట్టేస్తున్నా డని దళితులు కూడా ఆగ్రహిస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడి అధికారపార్టీ నాయకులకు సైతం అన్యాయం చేస్తున్న జిల్లాస్థాయి అధికారులను బదిలీలు చేసి పోస్టింగులు ఇవ్వకుండా చేస్తున్నా ఇలాంటి అధికారుల్లో భయం కలగడం లేదని, మండల స్థాయిలో అవినీతి అధికారులపైనా ప్రభుత్వం దృష్టి సారించాలని అధికారపార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

## మా భూమిని కాజేసే వారికి అధికారులు మద్దతు ఇస్తున్నారు,,

తమ భూమిని కాజేసే వారికే రెవెన్యూ అధికారులు మద్దతు ఇస్తున్నారని,తాము జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరి అధికారులకు ఫిర్యాదు చేసిన దళితులమని తమకు ఎవరు సహాయం చేయకుండా, తమ భూమిని అడ్డగోలుగా కాజేసేందుకు ప్రయత్నిస్తున్న వారికి రెడ్ కార్పెట్ వేసి మరి వత్తాసు పలుకుతున్నారని పెద్దపల్లి రెవెన్యూ గ్రామంలో 45 సంవత్సరాలుగా భూమిని నమ్ముకుని నేడు రెవిన్యూ అధికారుల పుణ్యమా అని భూమిని కోల్పోతున్న దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి రెవిన్యూ గ్రామంలో 1978లోనే సర్వే నెంబర్ 1012/1,1013/2,1014/1లో ముగ్గురు దళితుల పేర్లతో ఆరు ఎకరాల భూమి ఇచ్చారు. అందుకు సంబంధించి పట్టా నెంబర్ 130/88లో పెద్దపల్లి చిన్న పాలయ్య, పట్టా నెంబర్ 128/88లో పెద్దపల్లి వెంకటసుబ్బయ్య, పట్టానెంబర్ చిన్న



సుబ్బయ్య పేరుతో పట్టాలు జారీ చేశారు. అప్పటినుంచి నేటి వరకు ఆ భూమిని కాపాడుకుంటూ అవసరమైనప్పుడు వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారిమని, అయితే 2021లో తమకు తెలియకుండా తన్నీరు లక్ష్మీదేవి అనే మహిళ పేరుతో ఆన్లైన్ చేశారని ఆ సమయంలో తాము వెళ్లి ప్రశ్నించగా ఆన్లైన్ తీసివేశారని, అయితే నేడు ఆ భూమిలో వేరొకరు వచ్చి కంచె నాటడం, తాము వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేస్తే మీకు భూమి లేదు, మీ భూమిని రద్దు చేశాం అని చెప్పి దళితులమైన మా గొంతు కోసి రాజకీయ పలికిబడి ఉన్న కొందరు వ్యక్తులకు కట్టబెట్టేందుకు రెవిన్యూ అధికారులు సిద్ధమయ్యారని, ఎన్నిసార్లు సమాచార హక్కు ద్వారా వారి వివరాలు అడుగుతున్న అసలు సమాచార హక్కు ద్వారా మాకు సమాచారం అడిగే హక్కే లేదని తాహసిల్దార్ చెప్తుండడం చూస్తుంటే మరి దళితులమైన మాకు బ్రతికే హక్కు అయినా ఉందా లేదా అని, ఒకవేళ లేకపోతే సిద్ధవటం తాహసిల్దారే కొంచెం విషం ఇప్పిస్తే తాగి చనిపోతామని, పేదలని ఇలా వేధించుకొని మమ్మల్ని ఇబ్బందులు పెట్టడం కంటే మా ప్రాణాలు కూడా తీసుకొని మా భూములతో పాటు అవి కూడా తాహసిల్దార్ గారి ఆధ్వర్యంలో వారికి కొమ్ము కాసే వ్యక్తులకు అప్పగించాలని దళిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి మొత్తం రికార్డులు దళితుల పేరుతో ఉంటే ఇతరులకు అక్కడ భూమి ఎలా వచ్చిందో తెలపాలని, ముగ్గురు ఇతనికి ఇచ్చిన ఆరు ఎకరాల భూమి ఒకే వ్యక్తి పేరుతో ఎలా వచ్చింది, ఒకవేళ వస్తే వివరాలు తెలపాలని, ఇతర వ్యక్తులు దళితుల భూముల్లో ఎందుకు కంచెలు వేస్తున్నారని, మరి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు ఎందుకు మాట్లాడటం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. తమ భూమిని రెవిన్యూ అధికారుల సహకారంతో ఎవరు కాజేసిన అదే భూములు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం తప్ప తమకు వేరే మార్గం లేదని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు.

## కావాలనే టార్గెట్ చేస్తున్నారు,,,

తాము టిడిపి అని కావాలనే తమను సిద్ధవటం తాహసిల్దార్ టార్గెట్ చేస్తున్నారని, సిద్ధవటం మండలంలో వందల ఎకరాలు కబ్జాకు గురై కళ్ళ ముందర కనిపిస్తున్న అటువైపు కన్నెత్తి కూడా చూడని రెవెన్యూ అధికారులు తాము ఒక ఎకరాలో 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటుంటే, ఎవరో ఫిర్యాదు చేశారని తమకు నోటీసులు ఇచ్చి 30 ఏళ్లుగా సాగు చేస్తున్న భూములు నాలుగేళ్లుగా ప్రస్తుతం ఉన్న పనస తోటను రెండు రోజుల్లో తొలగించమని ఆదేశాలు ఇచ్చారని, తాము 30 ఏళ్లుగా అనుభవంలో ఉన్నామని చెప్తున్నా, నాలుగేళ్ల చెట్లు ఉన్నాయని చెప్తున్నా అన్ని తొలగించాల్సిందేనని నోటీసులు మీద నోటీసులు ఇస్తున్నారని, మరి ఇదే ధైర్యం ,తెగువ ఉంటే అందరికీ అదే విధంగా నోటీసులు ఇవ్వాలని, ఆ కాకుండా తాము కొన్ని విషయాలలో అధికారులను నిలదీశామనే కక్షతో ఇలా వ్యవహరించడం బాధాకరమని నరసింహారెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి దగ్గర ఫిర్యాదులు చేపించడం వెంటనే నోటీసులు ఇచ్చి తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం చూస్తుంటే రెవెన్యూ అధికారులు కావాలనే టిడిపి కార్యకర్తలను టార్గెట్గా చేసుకొని ఎవరి డైరెక్షన్లో పనిచేస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. తమ కుటుంబంలో తనతోపాటు తన తమ్ముడు కూడా ఉన్నారని తన తమ్ముడికి భూమి లేనందున గతంలోనే అసైన్మెంట్ కమిటీలో ఈ ఎకరా భూమిని నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నామని, మరి తన తమ్ముడికి భూమి తీసుకునే అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే గతంలో తన తల్లికి సంబంధించి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వీఆర్వో ఆర్ఐ అప్రూవల్ చేసిన ఎమ్మార్వో మాత్రం రిజెక్ట్ చేసి మళ్లీ అప్లై చేసుకో యాక్సెప్ట్ చేస్తానంటూ కావాలనే వేధిస్తున్నారని మరి తెలుగుదేశం గవర్నమెంట్లో కనీసం తెలుగుదేశం కార్యకర్తల భూములకు, వారి మనోభావాలకు కూడా విలువ లేకపోతే ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నామని నరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## అడిగింది చేయకపోతే ఉన్నది లేనట్లు చేస్తాం,,

తాము అడిగినట్లు చేయకపోతే ఉన్నది లేనట్లు చేస్తామని తమ నోటి కాడ కూడు తీసేలా సిద్ధవటం రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని, 2019 నుంచి 25 వరకు నలుగురు ఎమ్మార్వోలు కొత్త హైవేకు సంబంధించి తనకు షెడ్డు ఉందని రిపోర్ట్ లు ఇచ్చినా, ప్రస్తుత ఎమ్మార్వో మాత్రం కళ్ళ ముందు అంత పెద్ద షెడ్డు కనపడుతున్న మకి మీకు షెడ్డు లేదని, గతంలో ఉన్న అధికారులు తప్పు చేశారని కావాలని స్వార్థంతో తప్పుడు రిపోర్టర్లు పంపిస్తున్నారని, గతంలో ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, జేసీలు కూడా నేషనల్ హైవే అథారిటీ వారికి తమ షెడ్డు ఎస్టిమేట్ వేయాలని ఆదేశించారని, మరి



ఇంత మంది అధికారులు ఇచ్చిన రిపోర్టులను కాదని రెండు నెలల క్రితం వచ్చిన ఎమ్మార్వో స్వార్థంతో, వేధింపులకు గురిచేసేలా తప్పుడు రికార్డులు పంపుతున్నారని, ఆర్ అండ్ బి వారు కూడా ఎస్టిమేట్ వేసి ఇచ్చిన ఇంత మందికి అధికారులకు కనిపించిన షెడ్డు ప్రస్తుత ఎమ్మార్వో కి కనిపించడం లేదంటే మరి ఆయన ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదని, నేషనల్ హైవే లో వెళ్లే షెడ్డు వ్యాల్యూషన్ వచ్చే దాంట్లో 20 శాతం ఇస్తేనే రిపోర్ట్ అనుకూలంగా రాస్తానని రాయబారం పంపడం, తాము అందుకు నిరాకరించడం, గతంలో పనిచేసిన ఏ ఎంఆర్ఓ కూడా ఇలా అడగలేదని చెప్పడంతో కావాలని వేధిస్తున్నారని, ముఖ్యంగా తెలుగుదేశం కార్యకర్త అంటే మాత్రం వారు రెండు చేతులెత్తి దండం పెట్టిన తాహసిల్దార్ కరుణించే పరిస్థితుల్లో లేరని, అదే వైసిపి కి చెందిన అనేక కబ్జాలు, ఆక్రమణ పై ఫిర్యాదులు చేసిన కనీసం వారికి నోటీసులు ఇచ్చిన పాపాన కూడా పోలేదని బాధితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆన్లైన్ లేకుండానే ట్రాన్స్ఫారంకు అనుమతులు

పెద్దపల్లి రెవెన్యూ విలేజ్ లో ఆన్లైన్ లేకుండానే ట్రాన్స్ఫార్మర్ కు అనుమతులు ఇచ్చి రెవిన్యూ అధికారులు కొత్త చరిత్ర సృష్టించారు. సిద్ధవటం రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి భాగోతానికి ఇది ఒక మచ్చుతునక. ఆన్లైన్ ఉంటేనే సామాన్యులకు అనుమతులు ఇచ్చేందుకు సవాలక్ష కారణాలు చెప్పి కార్యాలయాలు చుట్టూ తిప్పుకునే అధికారులు మరి ఆన్లైన్ లేని నెంబర్ కు ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని ఎలా అనుమతులు ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. సిద్దవటం రెవెన్యూ కార్యాలయంలో కాసులు ఇస్తే నిబంధనలు కనిపించవని, వారు అడిగింది ఇవ్వకపోతే మాత్రం నిబంధనలతో పని లేకుండా వేధింపులకు పాల్పడుతూ , నోటీసులు జారీ చేస్తూ అవతల వారు చెప్పేది కూడా వినకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడం రెవిన్యూ అధికారుల పనిగా మారిందని పలు విమర్శలు ఉన్నాయి. మరి ఆన్లైన్ లేకుండా ట్రాన్స్ఫార్మర్లు కావాలంటే మాత్రం ఎవరైనా సరే నోట్ల కట్టలు పట్టుకొని సిద్ధవటం రెవిన్యూ కార్యాలయానికి వస్తే అనుమతులు ఇచ్చేస్తారు.

## టార్గెట్ తెలుగుదేశం

టార్గెట్ తెలుగుదేశం అంటే ఏదో వైసిపి వారు చేస్తున్నారు అనుకుంటే పొరపాటు. పాపం రాజకీయంగా వైసిపి వారు టిడిపి వారిపై విమర్శలు ఇప్పించిన రైతుల పొట్ట కొట్టే ఉద్దేశం అయితే మాత్రం వారికి లేదనేది స్పష్టమవుతుంది. అయితే ఇప్పుడు టార్గెట్ ఎవరు చేస్తున్నారు అంటే మాత్రం కచ్చితంగా రెవిన్యూ అధికారులని ప్రతి కార్యకర్త బహిరంగంగానే చెబుతున్నారు. ఇందుకు కారణం తెలియదు కానీ సిద్ధవటం రెవిన్యూ అధికారుల మూలాన అనేకమంది తెలుగుదేశం కార్యకర్తలు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. కనీసం తెలుగుదేశం కార్యకర్తలు చెప్పే జవాబులు గాని, వారి ఇస్తున్న అర్జీలను కానీ, ఫిర్యాదులను కానీ సిద్ధవటం తాసిల్దార్ పట్టించుకోకపోవడం, తిరిగి వారినే వేధింపులకు గురి చేయడం చూస్తుంటే తెలుగుతమ్ములను టార్గెట్ గా రెవిన్యూ అధికారులు పనిచేస్తున్నారని, కడప లో స్కెచ్ మొదలు పెట్టీ సిద్ధవటం లో అమలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం,,

రెవిన్యూ అధికారుల వేధింపులతో మూకుమ్మడి రాజీనామాలకు తమ సిద్ధమని తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా తమ భూముల జోలికి ఎవరూ రాలేదని, ఎకరా అర ఎకరా సాగు చేసుకుని అసైన్మెంట్లో దరఖాస్తు చేసుకున్న వైసిపి నాయకులు కూడా ఏ అధికారికి వేధించమని చెప్పలేదని, అయితే నేడు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి కూడా తమను ఇంతలా వేధిస్తూ, ఒకవైపు దళితుల భూములను, మరోవైపు దేవాలయ భూములను ఆక్రమిస్తున్న వారికి రెవెన్యూ అధికారులు మద్దతు పలుకుతూ టిడిపి కార్యకర్తలు వేధించడం బాధాకరమని, వెంటనే విచారించి అధికారులపై చర్యలు తీసుకుని టిడిపి కార్యకర్తలకు న్యాయం చేయకపోతే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమని తెలుగుదేశం నాయకులు తెలియజేశారు. అసలు ప్రభుత్వ భూముల్లో పెద్ద పెద్ద బిల్డింగులు కట్టుకున్న వారిని, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని వదిలేసి, తెలుగుదేశం కార్యకర్తల కు హక్కుగా ఉన్న అనేక భూములను, ఇతర నిర్మాణాలను టార్గెట్గా చేసుకొని సిద్ధపటం రెవిన్యూ అధికారులు పనిచేస్తున్నారని, మరి ఉన్నతాధికారులు గాని, తెలుగుదేశం నాయకులు కానీ వెంటనే స్పందించి అధికారులపై చర్యలు తీసుకోకపోతే మాత్రం ఏకంగా ఇక్కడ జరుగుతున్న దౌర్జన్యాలపై కేంద్ర కార్యాలయంలోనే ధర్నాకు దిగుతామని, అధికారం లో ఉన్న ఇలాంటి అధికారుల వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడుతుంటే చర్యలు తీసుకోకపోతే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు.




## బాల్య వివాహం చేయడం చట్ట రీత్యా నేరం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని తిమ్మసముద్రందేవాలయాలు యందు టౌన్ పరిధిలో లోని చర్చిల యందు మత గురువులకు, పూజారులుకు బాల్య వివాహ నిషేధచట్టం గురించివివరించడం జరిగింది. ఈ సందర్భంగా సమతా ఎన్.జి.ఓ. అధ్యక్షులు ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సు లో వివాహం చేయడం ప్రభుత్వచట్టం ప్రకారం నేరం, అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులపైన, పెద్దల పైన, చివరికి పురోహితుని పైన, రెండు సంవత్సరాలజైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని, అందువల్ల ఆడవారికి 18సంవత్సరాలలోపు, మగ వారికి 21సంవత్సరాలలోపు వివాహం చేయరాదని వివరించారు అనంతరం, సంస్థ కో ఆర్డినేటర్ ఉమశంకర్ రెడ్డి మాట్లాడు తూ బాలల ను, బడిలోగాని, బయటప్రదేశ్‌లలోగాని హేళన చేయరాదనీ, ఎటువంటి సమాచారం అయినా 1098కు డయల్ చేసి పిర్యాదు చేసినట్లుయితే, వారి వివరాలు గొప్యంగా ఉంచుతారని వివరించారు. అనంతరం పూజార్లుకు, చర్చిల ఫాదర్లకు అవగాహన కల్పించి, వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇందులో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

## ముగ్గురిని అరెస్టు చేసిన ప్రొహిబిషన్ అధికారులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** కడప ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇనస్పెక్టర్ నీలకండేశ్వరరెడ్డి, కోడూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైడ్ ఇనస్పెక్టర్ తులసి సిబ్బందితో కలిసి వారికి రాబడిన సమాచారము మేరకు కోడూరు మండలం, కోడూరు - రాజంపేట బస్సురోడ్ నుండి పోవు బొజ్జవారీపల్లె క్రాస్ వద్ద (3) వ్యక్తులను అరెస్టు, KG1-70070 గంజాయిను స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఇద్దరు వ్యక్తులు (2) పారిపోవడమైనది. విచారణ చేపట్టి వారిద్దరిని కూడా వెంటనే అరెస్టుచేసి రిమాండ్ పంపుతాము అని తెలుపడమైనది ఒక ఆటో ,మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకోవడమైనది.

## అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పని చేయడం అదృష్టంగా భావిస్తా





**(మొదటి పేజీ తరువాయి)**ఐఏఎస్ బ్యాచ్ కు చెంది ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ గా పని చేస్తున్న తనను రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా నియమించిందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డిఓ, జిల్లా అధికారుల బృందం, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లా అభివృద్ధికి పాటు పడతానని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవకాశం ఉన్న అంశాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, రహదారులు, పునరుత్పాదక ఇంధన వనరులు ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆదాయం పెరిగేలా చర్యలు చేపడతామన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు కళ్యాణి, భావన, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఏవో నాగభూషణం లు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే



పలువురు జిల్లా అధికారులు, పాత్రికేయులు, ప్రముఖులు తదితరులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# 27 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 27 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోనికెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ,కలికిరి, గుర్రం కొండ, పెద్దమండెం, కదిరి, ఎన్.పీ.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 27 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి: యస్.ఐ నరసింహ రెడ్డి



**వీరబల్లి, మేజర్ న్యూస్:** పార్ట్ టైం ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసే ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ఎస్ఐ నరసింహారెడ్డి ప్రజలకు అప్రమత్తం అయ్యేలా సూచించారు. కేవలం స్మార్ట్ఫోన్ ఉంటే ఇంట్లో కూర్చునే లక్షల్లో సంపాదించవచ్చని చెప్పే ప్రకటనలు, వాట్సప్, ఫేస్బుక్, టె లిగ్రామ్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా వస్తున్న సందేశాలను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆఫర్లకు లోనైన పలువురు వ్యక్తులు ఇప్పటికే తమ కష్టార్జిత డబ్బును మోసగాళ్ల చేతిలో కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేశారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతా నంబర్లు, ఆధార్, పాన్ కార్డు వంటి వ్యక్తిగత వివరాలను పంచుకుంటే భారీ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏదైనా అనుమానాస్పద సందేశం వచ్చినప్పుడు వెంటనే డిలీట్ చేయాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు. ప్రజల జాగ్రత్తతోనే ఇలాంటి మోసగాళ్లకు అడ్డుకట్ట వేయవచ్చని ఎస్.ఐ నరసింహ రెడ్డి స్పష్టం చేశారు.

## జోరుగా అండర్ 19 ఎస్జిఎఫ్ క్రీడా పోటీల ఎంపికలు











**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 షూటింగ్, ఫెన్సింగ్, టేబుల్ టెన్నిస్క్రీడల జిల్లా సెలక్షన్స్ ప్రొద్దుటూరులోని జార్జ్ కరోనరీ క్లబ్ నందు నిర్వహించబడినవి. ఇందులో సెలెక్ట్ ఐన క్రీడాకారులు ఈ నెల 23 నుంచి 26 వరకు కాకినాడ, రాజముండ్రి లలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సెలెక్షన్స్ జార్జ కరొనరీ క్లబ్, కార్యదర్శి సుధాకరెడ్డి ఆధ్వర్యంలో షూటింగ్ కోచ్ రాఘవ ఎస్ఏపీఈ, అల్లాబక్ష్ ఎస్ఏపి ఈ, శివారెడ్డి ఎస్ఏపి ఈలు నిర్వహించారని ఎస్‌జిఎఫ్ అండర్19 సెక్రటరీ చంద్రమోహన్ రాజు తెలియజేసారు. ఎస్ జి ఎఫ్19 ఉమ్మడి కడప జిల్లా జట్ల ఎంపిక క్రింద తెలిపిన తేదీలలో వివిధ అంశములలో జరుగును. 15న డీఎస్ఏ కడప స్టేడియం 1.జూడో 2.సెపక్తక్రా 3.wrestling 4.soft టెన్నిస్ 5.టెన్నిస్. 16న నందలూరు, నాగిరెడ్డి పల్లి ఫోన్ నెంబర్. 9290760996 1. బీచ్ వాలీబాల్ 17న జడ్పీహెచ్ఎస్ సిద్దవటం నందు 1.గట్కా 2.కళరియపట్టు అంశములయందు కడప జిల్లాజట్ల ఎంపిక లు నిర్వహించబడునని అండర్19 ఉమ్మడి కడప జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్ రాజు తెలియజేసారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**కేవి పల్లి మేజర్ న్యూస్:** కె.వి.పల్లి మండలం దిగువ వగళ్ళ (గంటవారిపల్లి)లో కె. అనసూయ భర్త లేట్ కే. వెంకటరమణ ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. భూమి పత్రాలు, విలువైన వస్తువులు పాటు నగదు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు. ఆస్తి నష్టం సంభవించడంతో అనసూయ విలేకరుల సమక్షంలో ఆవేదనను వ్యక్తం చేశారు



సూర్య
www.suryaa.com
సోమవారం
15 సెప్టెంబర్ 2025

# మందా శీనుకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

▪ రెండు దశాబ్దాలుగా నాయకు టిడిపి గుర్తించాలి ▪ ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రెండు దశాబ్దాలకు పైగా పసుపు జెండా మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి కృషిచేసిన టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా గ్రామస్థాయి నుంచి ప్రస్థానం మొదలుపెట్టిన మందా శ్రీను పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసి తెలుగుదేశం పార్టీ పట్టణ యువత అధికార ప్రతినిధిగా, జిల్లా ఉపాధ్యక్షులు గాను, ప్రధాన కార్యదర్శిగానూ, రాపూరు నియో జకవర్గ పరిశీలకులుగానూ విశేష సేవలందించారని, ప్రస్తుతం ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారని తెలిపారు. టిడిపిలో మదన్ మోహన్ రెడ్డి హయాం నుంచి పసుపులేటి బ్రహ్మయ్య, మేడా మల్లిఖార్జున రెడ్డి, బత్యాల చెంగల రాయుడు, సుగవాసి బాలసుబ్రహ్మణ్యం తో పాటు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ బాధ్యులు చమర్తి జగన్మోహన్ రాజు వరకు అందరితో కలిసి పని చేసి పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. అలాగే గత వైసిపి విధ్వంస పాలనలో అనేక దాడులను ఎదుర్కొని, అక్రమ కేసులు సైతం తట్టుకుని నిలబడి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని అన్నారు. అతని శరీరంలో పసుపు రక్తమే ప్రవహిస్తోందని, రెండు దశాబ్దాలకు పైగా కండువా మార్చకుండా పసుపు జెండా మోస్తూ అహర్నిశలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, అంతేకాకుండా నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గంలో బలమైన బంధుగణం కలిగి, ఎంతటి వారినైనా ఆకట్టుకోగలిగే వాగ్ధాటి కలిగిన మందా శ్రీనివాసులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కేటాయించి దళితుల అభ్యున్నతికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కోరారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతి అయిన నారా చంద్రబాబు మందా శ్రీనివాసులు కృషిని గుర్తించి ఆయనకు పదవి కేటాయిస్తే ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు తన సామాజిక వర్గాన్ని కలుపుకొని రానున్న స్థానిక సంస్థలలోనూ, సార్వత్రిక ఎన్నిక ల్లోనూపసుపు జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. విద్య, ఉపాధి, ఆర్థిక రంగాలలో వెనకబడ్డ మాదిగ సామాజిక వర్గానికి ఎస్సీ వర్గీకరణ అనే బ్రహ్మాస్త్రం ద్వారా మాదిగల అభ్యున్నతికి పాల్పడిన నారా చంద్రబాబు నాయుడు మందా శ్రీను కృషి గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుత నియోజకవర్గ బాధ్యులు చమర్తి జగన్మోహన్ రాజు మందా శ్రీనివాసులుకు నామినేటెడ్ పదవి వచ్చేలా అధిష్టానానికి సిఫార్సు చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి సూరేపల్లి మురళీధర్, జిల్లా అధ్యక్షులు ఎంబులూరు సుబ్ర హ్మణ్యం, మండల అధ్యక్షులు గొంటు సుబ్రహ్మణ్యం, ఓబులవారిపల్లె మండలం అధ్యక్షులు లేబాక బాల నరసింహులు, పుల్లంపేట మం డలం అధ్యక్షులు మినుకు సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏస్తుక్రీస్తు కృపాకటాక్షాలతో ప్రజలు ఆనందంగా జీవించాలి

▪ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ▪ జోయల్ గాస్పెల్ మినిస్ట్రీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏసుప్రభువు దీవెనలు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షిం చారు.ఆదివారం మదనపల్లె నియోజకవర్గం,నిమ్మనపల్లె జోయల్ గాస్పెల్ మినిస్ట్రీ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా చర్చి నిర్వహకులు,క్రిస్టియన్ మత పెద్దలు,స్థానిక వైసిపి నాయ కులు నిస్సార్ అహమ్మదుకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. అనంతరం చర్చ ఫాదర్ జయ కుమార్ ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ యేసుప్రభువు దీవెనలు అన్నివర్గాల ప్రజలపై ఉండాలని,సర్వమత సామరస్యం యేసు క్రీస్తు ఆకాంక్ష అని,ప్రజలకు మంచి జరగాలని,కులం ఏదైనా మతం ఏదైనా మనుషులంతా ఒక్కటే అనే భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహించి నప్పుడే మనిషి జన్మకు సార్థకం లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మదుతోపాటు పాల్ చంద్రశేఖర్,రాజేష్, మయూర్,రిచేయి,హేమంత్ కుమార్,యోగానంద రెడ్డి,వేముల రెడ్డి శివకృష్ణ,డవ్‌నాగరాజు,నవాజ్,నాగిరెడ్డి,దామోదర్, రవితేజ, నరసింహ రాజు,ఖాదర్‌బాషా,సుధాకర్,ఉదయ్‌కుమార్ రెడ్డి,రెడ్డి భాస్కర్,కొత్తపల్లి మహేష్,మిలిటరీ మల్లికార్జున రెడ్డి,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌కి జై అంటున్న చియ్యవరం గ్రామస్తులు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి పై నమ్మకంతో టీడీపీలోకి అడుగుపెట్టిన చియ్యవరం గ్రామస్తులు. 40సంవత్సరాల తర్వాత తొలిసారి ముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో చియ్యవరం గ్రామ ప్రజలు టీడీపీ జెండా పార్టీ పట్టారు. స్థానిక మండలంలోని చియ్యవరం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ ,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలోకి చేరారు.అభివృద్ధి పథంలో కొడూరును నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపైన నమ్మకం, రూపానంద రెడ్డి కృషిపైన విశ్వాసంతో ఈ కుటుంబాలు టీడీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరగా వారిని సాదరంగా కండువా కప్పి ఆహ్వానించారు.గత 20 సంవత్సరాల్లో రైల్వే కోడూరు నియో జక వర్గంలో కనిపించని అభివృద్ధిని కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం చేయగలిగిందని, ప్రజల కోసం రూపానంద రెడ్డి చూపుతున్న తపన పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని గ్రామస్థులు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ లోకి నలసిద్దు నరేష్ రెడ్డి నలసిద్దు రవీంద్రా రెడ్డి నలసిద్దు నరసింహా రెడ్డి నలసిద్దు జగదీశ్వర్ రెడ్డి నలసిద్దు హరినాథ్ రెడ్డి నలసిద్దు రజినీకాంత్ రెడ్డి మద్దిన చంద్రనాయుడు మద్దిన రామచంద్ర నాయుడు మద్దిన మల్లీ నాయుడు మద్దిన సుబ్బరామనాయుడు బుద్ది లక్ష్మీకర్ రెడ్డి నూక



జగన్మోహన్ రెడ్డి మామిళ్ళ కృష్ణా రెడ్డి వేమన జ్యోతి జలకం ఆంజ నేయులు జలకం సిద్ధమ్మ కలగంట్లు లక్ష్మమ్మ నగిరిపాటి చిరంజీవమ్మ నగిరిపాటిసిద్దు ఈగ ఈశ్వరయ్య ఈగ రత్నమ్మ నగిరిపాటి ఈశ్వరమ్మ, కాందా రవణమ్మ, పాశాల వేడుకొండల పాగాల కల్పన కొండా శేఖర్ వెంకటరమణ మల్లు శివ మల్లు శృతి మల్లు రవి నగరపాటి మాధవి నగరపాటి వెంకటేష్ నగరపాటి జాస్మిన్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు స్థానిక కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

# నల్ల గంగమ్మ ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :**
మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు వేలాది గా భక్తులు తరలి వచ్చారు ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు క్యూ లైన్ లలో వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.



# ప్రత్యూష హైస్కూల్ ఉపాధ్యాయుడు సురేష్ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** తిరుపతి చిగురువాడలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో, అపుస్మా తిరుపతి యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీ ప్రత్యూష హైస్కూల్లో గత పది సంవత్స రములుగా లెక్కల ఉపాధ్యాయుడుగా పని చేయుచున్న మేరువ సురేష్‌ని స్థానిక ఎమ్మెల్యే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ దృశ్యాలువాతో మెమె ంటోను బహుకరించి ఘనంగా సత్కరిం చారు. సురేష్ సేవలను కొనియాడుతూ కరస్పాం డెంట్ కాసల భాను ప్రసాద్ అభినందిం చారు. హెడ్మాస్టర్ నరసింహులు, ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఇన్చార్జిలు రవి, రాధ ఉపాధ్యాయులు వాసు, సరళమ్మ రహిమాన్ ప్రసన్న నందిని, ప్రవీణ, బాబి, గంగా, రజిని, దివ్య, మౌనిక, నీలవేణి, రెడ్డమ్మ మొదలగు వారు తమ తోటి ఉపాధ్యాయులకి బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల అభినం



దనలు తెలియచేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సురేష్ మాట్లాడుతూ పిల్లలను చక్కని మార్గంలో ఉంచి లెక్కలలో నూటికి నూరు మార్కులు సాధించే విధంగా సులభమైన పద్ధతుల్లో నా సేవలు ఇంకా అందిస్తానని సంస్థ అభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు.

# ఏపీ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా రామకృష్ణ ఆచారి

– ఘనంగా సన్మానించిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్ట ణానికి చెందిన పచ్చిపాల రామకృష్ణ ఆచారి నియమి తులయ్యారు.ఈ మేరకు శనివారం టిడిపి అధిష్టానం నియామకపు ఉత్తర్వులను జారీ చేసింది.ఈ నేపథ్యంలో అఖిల భారతీయ స్వర్ణకార సంఘం కార్యదర్శి,ఏబీసీ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లిభాస్కరా చారి ఆదివారం పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆయన సతీమణి 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసిలను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీకి రామకృష్ణ ఆచారి అందించిన సేవలను గుర్తించి ఏపీ విశ్వ బ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్ట రుగా నియమించడం శుభసూచక మ న్నారు.ఈ పదవికి రామకృష్ణ ఆచారి వన్నె తీసు కొస్తారని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రా హ్మణులు ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో రామకృష్ణఆచారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



# ‘బి’,‘సి’ సర్టిఫికెట్ పరీక్షలలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్లు100 శాతం ఉత్తీర్ణత

– అభినందించిన యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మిట్స్ మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) నందు గల ఎన్.సి.సి క్యాడెట్లు 2024 –25 విద్యా సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన యెన్.సి.సి ‘బి’ మరియు ‘సి’ సర్టిఫికెట్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మొత్తం 45 మంది క్యాడెట్లు ‘బి’ సర్టిఫికెట్ పరీక్షకు హాజరై,06 ఏ గ్రేడ్‌లు మరియు 39 బి గ్రేడ్‌లను సాధించగా,29 మంది క్యాడెట్లు ‘సి’ సర్టిఫికెట్ పరీక్షకు హాజరై,26 ఏ గ్రేడ్‌లు మరియు 03 బి గ్రేడ్‌లను సాధించారని ఆయన అన్నారు.ఈ సర్టిఫికెట్‌లను కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యెన్.వి.మోనిష్ మరియు చిత్తూరులోని 35ఆంధ్రా బెటాలియన్ యెన్.సి.సి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ క్యాడెట్లకు అధికారికంగా సర్టిఫికెట్లను అందజేశారు.35 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.వి.మోనిష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి.లోగనాథన్ మరియు తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియా వారి నిరంతర మద్దతు మరియు ప్రోత్సాహానికి యూనివర్సిటీ యాజమాన్యం తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అద్భుతమైన విజయం మిట్స్ యూనివర్సిటీలోని ఎన్.సి.సి అధికారులు మరియు ఫ్యాకల్టీ మెంటర్ల సమర్థవంతమైన మార్గదర్శకత్వంలోక్యాడెట్లక్రమశిక్షణ, అంకిత భావం మరియు పట్టుదలను ప్రతిబిం బిస్తుంది. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ అందించే యెన్. సి.సి సర్టిఫికెట్లు,విద్యార్థులలో నాయకత్వం, జట్టుకృషి మరియు దేశభక్తిని పెంపొందించడంతో పాటు కెరీర్ అవకాశాలను మెరుగుపరుస్తాయి కాబట్టి అవి ఎంతో విలువైనవన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టరుగా మైపోర్స్ మహేష్

– శుభాకాంక్షలు తెలిపిన జనసేన,కూటమి నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐ ఐసీ) డైరెక్టరుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ మైపోర్స్ మహేష్ నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం జనసేన అధినాయ కత్వం నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా ఆదివారం డాక్టర్ మైపోర్స్ మహేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవిని అప్పగించిన జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక జనసేన నాయకులకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,కూటమి నాయకులకు,జనసేన పార్టీ జెండా మోసి నాతోపాటు దశాబ్దం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించి కూటమి ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలు పెంచుతానన్నారు. ఇప్పటికే జనసేన స్టేట్ జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్నానని,ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,జన సైనికులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# నా బిడ్డను కాపాడండి సీఎం సారూ...

▪ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నాగచైతన్య ▪ చికిత్సకు ప్రభుత్వం సహకరించాలంటూ తల్లి సుమలత వేడుకోలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్నతనకుమారుడునాగచైతన్య(15) మెరుగైన వైద్యం అందించి కాపాడాలని తల్లి బోనంశెట్టి సుమలత కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే.. సుండుపల్లె మండల పరిధిలోని దిన్నెమీద బలిజపల్లి గ్రామానికి చెందిన బోనం శెట్టి నాగచైతన్య ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో రాయచోటిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చూపించారు. జ్వరం తగ్గకుండా తీవ్రమైన కడుపునొప్పి రావడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు వేలూరు సిఎం సికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఇతనికి బోన్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారించారు. చికిత్స కోసం దాదాపు 60 లక్షల వరకు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఎటు తోచని దీనస్థితితో కుప్పకూలిపోయారు. తన భర్త జీవనోపాధి కోసం కువైట్ దేశంలో పని చేసుకుంటూ జీవనాన్ని నెట్టుకొస్తున్నాడని, తమ బిడ్డకు ఈ వింత వ్యాధి రావడంతో ఏం చేయాలో తమకు దిక్కుతోచలేదని ఆమె తమ బాధలను చెప్పుకుంటూకుమిలిపోయారు.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు తమ బిడ్డకుప్రాణ బిక్ష పెట్టాలని ఆమె ప్రాధేయ పడ్డారు. దాతలుకూడాముందుకు వచ్చి తమ బిడ్డ వైద్యానికిసహాయంచేయాలనిఆమె వేడుకుంటున్నారు.

# తెలంగాణలో జరిగిన సెమినార్ కు హాజరైన పీలేరు సర్పంచ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పీలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాష ఆదివారం తెలంగాణలోని మేడ్చల్ పోలీస్ శిక్షణ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ వినియోగంవల్ల జరిగే అనర్థాలగురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పోలీస్ శిక్షణ కళాశాలలో మధుకర్ స్వామి, ప్రమీల్ అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి హాజరైన పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా.. తన ఆహ్వానం మేరకు విచ్చేసి అమూల్యమైన సందేశాలను తెలియజేసిన సినీ నటుడు అలీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే తమ ధ్యేయమని అన్నారు.

# మదనపల్లి సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం – పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కూటమి పాలనలో మదనపల్లి అభివృద్ధి మహర్దశను సంతరించుకుంటోందని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మున్సిపల్ నిధులతో ఎస్బిఐ కాలనీలో మురుగునీటి కాలువ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.మున్సిపల్ కమి షనర్ ప్రమీల,స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి మురికినీటి కాలువ నిర్మాణం కోసం టెంకాయ కొట్టి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రాంనగర్ పార్కులో సిమెంట్ రోడ్డుతోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూమిపూజ నిర్వహించారు,సిటిఎం రోడ్ బాపూజీ పార్కులో పిల్లల ఆట వస్తువులతోపాటు కాంపౌండ్ నిర్మాణం కోసం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో సిఎఫ్ఎంఎస్ పేరుతో మున్సిపల్ నిధులను రాష్ట్ర ఖజానాకు మళ్ళించుకుని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే సిఎఫ్ఎంఎస్‌ను రద్దు చేసేందుకు తీవ్రంగా కృషి చేశారని,ప్రస్తుత సీఎంఎఫ్ఎస్ రద్దు కావడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి జోరు అందుకుంటుందన్నారు.గత ఐదేళ్ల పాలనలో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చేవారు కాదని,ఇప్పటి తెలుగుదేశంప్రభుత్వంలో పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు ముందుకువస్తున్నారనితెలిపారు. అభివృద్ధి చేయడంఅంటేతెలుగుదేశంపార్టీకిమాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.పట్టణంలో వర్షాల కారణంగా దోమలు పెరిగి,ప్రజలు జ్వరాలతో బాధపడు తున్నారని,పాగింగ్ చేయించేం దుకు యుద్ధ ప్రాతిపదికనచర్యలుచేపడుతున్నట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల సచివాలయ ఉద్యోగులు,తెలుగుదేశం నాయకులు శ్రీరామసహదేవనాయుడు,బాబ్జి,నాదెళ్ల శివప్రసాద్, ఆర్ఎస్ షంషీర్,బీదంగురునాథ్ యాదవ్ ,శ్రీరా ములు,బెల్లె రెడ్డిప్రసాద్,జాఫరున్నిసా,రామిశెట్టికృష్ణ (కమలా మర్రి), రామిశెట్టి రెడ్డి కేశవ,బండి పవన్ కుమార్, నాగమణి,రెడ్డి రాయల్,బిల్డర్ రామకృష్ణ,ఖాసిం, అశోక్,యర్రబెల్లి వెంకట రమణారెడ్డి, కంచర్ల మల్లికార్జుననాయుడు,బాలమాలిశేఖర్, జీవినాయుడు, చల్లాచలపతి,నాయక్, మం జునాథ్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



# దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆర్యవైశ్య సంఘం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు గ్రామంలో వెలసి అన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఉదయం దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఉదయం అమ్మవారి పంచామృతాభిషేకములనంతరం పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనముగా జరిగినది ఈ కార్యక్రమంలో గౌరవ సంఘ అధ్యక్షులు కోపరపు నరసింహులు, సభ్యులు మేడా వెంకటసుబ్బయ్య , సంఘం మాజీ అధ్యక్షులు కామిశెట్టి పార్ధసారథి , ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుణిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి చలపాటి హరినాథ్, కోశాధికారి కామిశెట్టి వీర వెంకట సత్యనారాయణ గుప్తా , ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలపాటి శ్రీధర్, దేవస్థానం అధ్యక్షులు కామిశెట్టి బాలాజీ, ఆర్యవైశ్య సంఘం పాలకవర్గం, కమిటీ సభ్యులు మహిళా మండలి వారు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడమైనది.



సూర్య www.suryaa.com

సోమవారం 15 సెప్టెంబర్ 2025

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడపరాదని మండల ఎస్ ఐ మల్లికరుజ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం కడప రేణిగుంట జాతీయ రహదారి మార్గాన కన్యక చెరువు కట్ట మీద వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనదారులు తప్పని సరిగ్గా హెల్మెట్, వాహనాలకు సంభందించిన పత్రాలుతో వాహనాలు నడపాలనిసూచించారు.ట్రాఫిక్‌నియమాలుపాటించాలిఅని అన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన జరిమానాలు తప్పవని అన్నారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే వారి కుటుంబ సభ్యులకు జైలు శిక్షా, జరిమానా ఉంటుందని అన్నారు.

# ఘనంగా షేక్ దర్బార్ వలి,రిజ్వానాల వివాహ వేడుక

– వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బైపాస్ రోడ్డు,చంద్ర కాలనీ ఎంట్రన్స్ నందు గల జీనత్ కళ్యాణ మండపంలో ఆదివారం షేక్ దర్బార్ వలి,షేక్ రిజ్వానాల వివాహ వేడుక ఘనంగా జరిగింది.ఈ వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ముందుగా రెడ్డి సాహెబ్ కి పెళ్లి కుమారుడి తల్లిదండ్రులు షేక్ బావాజీ,మౌలాని వారి బంధువులు ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా రెడ్డి సాహెబ్ పెళ్లికి విచ్చేసిన ప్రజలతో కాసేపు ముచ్చటించారు.వివాహాలు భారతీయ ఆచార సంప్రదాయాలకు నిదర్శ నమన్నారు.హిందూ,ముస్లింలు వారివారి సాంప్రదాయాలు మేరకు నిర్వ హిస్తారని అన్నిమతాలు వారు హాజరై మతసామరస్యాన్ని చాటడం ఆదర్శనీయ మన్నారు.అదేవిధంగానూతన వధూవరుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాలెటీ,షేక్ మహమ్మద్ అలీ,నాగరాజ,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇరువు వర్గాల మధ్య ఘర్షణ ఇద్దరికీ గాయాలు



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** కె.వి.పల్లిమండలంఇర్రి వాండ్ల పల్లిగ్రామంలో భూమి వివాదంతో రెండువర్గాలమధ్య ఘర్షణ జరిగింది.ఈ సంఘటనలో చప్పిడి నాగరాజా నాయుడుకి తీవ్రంగా గాయపడ్డారు. సోకుల జగన్మోహన్ నాయుడుకి స్వల్ప గాయాలయ్యాయి. నాగరాజా నాయుదు వేసుకున్న దిబ్బను జగన్మోహన్ నాయుడు జెసిపి సహాయంతో తొలగించడంతో వాగ్వాదం మొదలైదాడులకుదారి తీసింది. గాయపడిన నాగరాజాను కుటుంబ సభ్యులు పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు.

# వేరుశనగ రైతులను నిండా ముంచిన బూడిద తెగులు

– నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందజేయాలి – కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బూడిద తెగులుతో వేరుశనగ పంట పూర్తిగా దెబ్బ తిందని,రైతన్నలను నిండా ముంచేసిందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గం,కోసువారి పల్లి,పెద్దగుట్టపల్లి గ్రామాల్లో బూడిద తెగులుతో దెబ్బతిన్న వేరుశనగ పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పంటలో వ్యాధి విస్తరించి ఆకులు,మొక్కలు ఎండిపోవడంతో రైతులు భారీగా నష్టాలను ఎదుర్కొం టున్నారన్నారు.గత ప్రభుత్వాలు,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇలాంటి పంటనష్టాలు సంభవించినప్పుడు పంటను రిజిష్టర్ చేసి తగిన పరిహారం అందించేవారన్నారు.అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులు రైతులను సచివాలయం వద్దకు పిలిపించి మాత్రమే వివరాలు తీసుకుంటున్నారని ఆరోపించారు.బూడిద తెగులు కారణంగా వేరుశనగ పంటను కోల్పోయిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు.వెంటనే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వేరుశనగ పంటలపై బూడిద తెగులుతో వచ్చిన ఈ సమస్య తక్షణం పరిష్కరించకపోతే వచ్చే సీజన్‌లో రైతులు వేరుశనగ సాగును తగ్గించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

బత్యాల సమక్షంలో టీడీపీలో చేరిన కుటుంబాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం – కూటమితో కలిసి పనిచేయడం మా లక్ష్యం టీడీపీ తీర్థం పుచ్చుకున్న శెట్టిగుంట నాయకులు అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు స్థానిక మండలం శెట్టిగుంట గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించగా., ఆ పర్యటనలో భాగంగా బత్యాల చంగల్ రాయలు సమక్షంలో యస్ ఎం డి షఫీ ఆధ్వర్యంలో యస్ ఎం షామీర్, యస్ ఎం కరీముల్లా, అజ్మీర్ భాష, జబీల్, నాసిర్ ఇంకా సుమారు కొన్ని కుటుంబాల వారు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని అందుకే టీడీపీ లో చేరి కూటమితో కలిసి పనిచేయాలని నిర్ణయి ంచుకున్నామనిఅన్నారు.అనంతరంబత్యాలచంగల్ రాయలు మాట్లాడుతూ ఇప్పటికైనా మీ భవిష్యత్తును రాష్ట్రఅభివృద్ధినిదృష్టిలో పెట్టుకొని పని చేయడానికి ముందుకు వచ్చినందుకు మిమ్మల్ని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని స్థానిక సంస్థల ఎన్నికలనుదృష్టిలోపెట్టుకొనిఅందరూ కలిసికట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ సూచించారు.అలాగే గ్రామంలో ప్రజలు తెలియజేసిన సమస్యలనుపై సంబంధిత అధికారుల దృష్టికి చరవాణి ద్వారా తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్యాలనాగరాజుప్రసాద్,సర్పంచ్‌సాలపక్షి చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ బల్లేపల్లి భాస్కర్, కోలా బాలసుబ్రమణ్యం, మాజీ ఎంపీటీసీలు బొడ్డు రమణ, షేక్ ఖలీల్, ఎస్.వి గోపాల్, అలగల కాలేషా, కోలా రాము, రుద్ర నాగేశ్వరరావు, శెట్టి నాగభూషణం,కోలాఈశ్వరయ్య,నాగినేని చంగల్రాయుడు, కోలా సుబ్బరాయుడు ఇంకా పలువురు కూటమి పార్టీల నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దూదేకుల అసోసియేషన్ ద్వారా స్టేట్ డైరెక్టర్‌కి ఘన సన్మానం





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా దూదేకుల సంఘం రిజిస్ట్రేషన్ వారి ద్వారా ఆదివారం కడప నగరం ఎర్రముక్కపల్లె సర్కిల్ దగ్గర దూదేకుల భవనంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన శ్రీ డాక్టర్ నాగూరు వీరభద్రుడుని మండ పంపల్లి ఎంపీటీసీ, జిల్లా దూదేకుల అసోసియేషన్ అధ్యక్షుడు సింకేసుల భాష అధ్యక్షతన శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం పెద్దలు కమిటీ మెంబర్లు మాట్లాడుతూ మనందరికీ సుపరిచితుడు నాగూరు వీరభద్రుడుకి డైరెక్టర్ పోస్టు రావడం చాలా సంతోషకరమని, మన దూదేకుల సంఘం లో ఉన్న చిన్న చిన్న పొరపత్యాలను విడనాడి మన సమస్యలను స్టేట్ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని, వారి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి ప్రతి సమస్యను పరిష్కరించు కోవాలని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న సన్మానాల ద్వారా నాకు మన కుల పెద్దలు ఇస్తున్న అపూర్వ గౌరవాన్ని నేను బాధ్యతగా స్వీకరించి మన దూదేకుల సం ఘీయులకుఅన్ని రకాలుగా ముందుండి ఆదు కుంటానని, నా దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని ప్రభుత్వానికి వివరించి కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటారని ప్రభా ముఖంగా తెలియజేశారు.కాగామన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దూదేకుల ఫెడరేషన్‌గా మాత్రమే ఉన్న మన కుల సంఘాలను గుర్తించి మొట్ట మొదటి సారిగాకార్పొరేషన్లనుకేటాయించి వాటికి నిధులను సమకూర్చి దూదేకులను గుర్తించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుకి కూటమి పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశాన్నిచ్చిన పార్టీకినాదూదేకుల కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరుఖాదర్బాషా,కల్లూరిచిన్నబాదల్లా, తొండూరు చిన్నబాబు, ఆటోబాబు, బాబు సాహెబ్,బాబయ్య, చౌడయ్య,పుల్లయ్య,ఖాదరయ్య, రాజన్న,కులయప్ప, హుస్సేన్,కమల్‌భాష,బాబయ్య,మహమ్మద్ హుస్సేన్,కేపీహుస్సేన్ సాబ్, మస్తాన్ సాబ్, చెన్నకేశవులు, మహీం ,చిన్నరాజా, షహీం తదితర జిల్లా దూదేకుల పెద్దలు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ల కొరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి




– కేంద్రం రద్దుచేసిన రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరించాలి – సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డు జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా ఎపిలోను వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.రోజురోజుకు వయో వృద్ధులపై దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు 2007 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు.కరోనా సమయంలో కేంద్రం రద్దు చేసిన రైల్వే రాయితీని తిరిగి పునరుద్దరించాలని కోరారు.రాష్ట్రంలో వయోవృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అక్టోబర్ నెలలో వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ వయోవృద్ధులకు సన్మానం చేయనున్నట్లు ప్రకటించారు. ప్రొపెసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 నుండి 65 ఏళ్ళ వరకు పెంచుతుండటంపై స్పష్టత రావాలన్నారు. ఆనంతరం వై.యస్ మునిరత్నం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమావేశాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాతో ఆదర్శంగా నిలడడం అనదంగా ఉందన్నారు.మహిళా న్యాయవాది అనురాధ మాట్లాడుతూ వయోవృద్ధులపై దాడులు నివారణకు అనేక చట్టాలు ఉన్నాయిని,దీనిపై ఎవరు బయపడాల్సిన అవసరం లేద న్నారు.గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ తాను విశ్రాంత ఉద్యోగిగా రెండు సంఘాల ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి ఇప్పటి వరకు 24 అవార్డులు జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిల్లో అందుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఇందులో సీనియర్ సిటీజన్స్,టౌన్ అపెక్స్ వెల్ఫేర్




అసోసియేషన్,ప్రజా చైతన్య స్రవంతి సభ్యులు సహకారం ఎంతో ఉందన్నారు.కామకోటి ప్రసాద్ రావు మాట్లాడుతూ సమాజానికి ఎంతో సేవలు అందించి, వృద్ధాప్యంలో కూడ కలసిమెలసి ముందుకు సాగుతున్న సీనియర్ సిటిజన్స్ సేవలునేటియువతకుఆదర్శమన్నారు.అనంతరం మహిళా న్యాయవాదులు అనురాధ,నాగమణి,అవార్డు గ్రహిత గొల్లపూడితిరుపతిరావుతదితరులను దుశ్యాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించడంతోపాటు వారి సేవల ను కొనియాడారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఉపాధ్యక్షులుజగన్‌మోహన్,గౌరవ అధ్యక్షులువై.వైస్‌మునిరత్నం,ఆర్గనైజర్ఎన్.వి నాయుడు, రాష్ట్ర ప్రివిలేజ్ కమిటి లైఫ్ మెంబర్ ధనలక్ష్మి,మహిళా ప్రతినిధి సర స్వతమ్మ,పెన్షనర్స్ పార్టీ నాయకులు సి.ఆర్ శ్రీనివాసులు,ప్రముఖనవలరచయితటిఎస్ఏకృష్ణమూర్తి, కరెస్పాండెంట్‌కామకోటిప్రసాదరావు,భవానిప్రసాద్, ప్రేమ, రామ్మోహన్ రెడ్డితోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా రాష్ట్ర డైరెక్టర్‌కి సన్మానం

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** కడప నగరంలోని చిన్నచౌక మెయిన్ రోడ్డులో సాయి అక్షిత ప్రథమ చికిత్స కేంద్రం లోరాష్ట్రనూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమింపబడ్డ మాధవరం వన్ ఆర్ఎంపీ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ను కడప జిల్లా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ వారు నగరకమిటీవారుకలసిగ్రాండ్‌గా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ మన తోటి తెలుగుదేశం పార్టీకి పని చేస్తూ మన ఆర్ఎంపీ వ్యవస్థకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాల అందించాలని స్టేట్ డైరెక్టర్గా నియమితులైన వీరభద్రుడుని కోరారు. స్టేట్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ గత 30 సంవత్స రాలుగా మన ఆర్,ఎం,పీ లు సోదరులు కష్టాలుబాధలునాకు తెలుసునని మన కష్టాలను వీలైనంత వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంతవరకు ఆర్ఎంపీ సోదరులకు మంచి జరిగే విధంగా చర్యలు తీసుకుంటాననిసభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు,జనరల్‌సెక్రెటరీ శివకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి ఫార్మసీ జెహెచ్చి చైర్మన్ సురేష్ తదితర ఆర్ఎంపిఅసోసియేషన్‌సభ్యులు పాల్గొ న్నారు. లక్కిరెడ్డి పల్లె గాలివీడు రామాపురం మండలా ల మార్కెట్ యాడ్ చైర్మన్గా నియమితులైన లక్కిరెడ్డిపల్లె ఆర్.ఎం.పి డాక్టర్ షఫీనాయక్‌ని కూడా ఈ సందర్భంగా సన్మానం జరిగింది.



# ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కడప/ అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో పలువురు జర్నలిస్టుతో కలిసి ఆదివారం బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర కన్వీనర్ రవికుమార్ మరియు కోకన్వీనర్ల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పలువురు జర్నలిస్టులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు,ముందుగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పత్తి హేమలత, పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, అక్కిసెట్టి జ్యోతిర్మయి, కొండపల్లి సుగుణ, లక్ష్మీకాంతమ్మ సముద్రాల పద్మావతి ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం అమ్మవారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు మహిళలకు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరుల పూటీ ప్రసాద్, శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం అధినేత డాక్టర్ రచపూడి దిలీప్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, చాటుకొండు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్న వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువాతో పలువురిని జర్నలిస్టులు వారిని సత్కరించారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టులను వారి సేవలను అభినందిస్తూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఉమ్మడి జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హాజరైన పలువురికి శివా టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివ నారాయణ, పావని టెక్స్ టైల్స్ యజమాని కోట మధుసూదన్ సహకారంతో పలువురికి పట్టు పంచ, పట్టు



టవలను పలువురికి అందజేశారు, జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం అనే కమిటీని కన్వీనర్ రవికుమార్, మరియు కో కన్వీనర్స్ ఒక నామకరణం చేయడం ఎంతో సంతోషకరమన్నారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారిదలా పని చేసే జర్నలిస్టులు సేవలు మరువ లేనివన్నారు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక వేదిక పైకి ఆహ్వానం పలికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప సంకల్పమని పలువురు వక్తలు కన్వీనర్ కోకన్వీనర్లకు వారు అభినందనలు తెలిపారు, కడప అన్నమయ్య జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా వారికి చేయూతనిచ్చే విధంగా అందుబాటులో ఉంటామన్నారు,సమిష్టి కృషి తో మరికొందరు కూడా ఆర్యవైశ్యులు జర్నలిస్టులుగా ముందుకు వచ్చి మనలో మనకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు,అమ్మవారి ఆశీస్సులతో మీ సంఘం దిన దిన అభివృద్ధి చెందాలని పలువురు ఆశీర్వదించారు, అనంతరం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఇంచార్జ్ వల్లంకొండు వెంకటరమణ, చలపాటి రవికుమార్ తోపాటు పలువురు మాట్లాడుతూ కలం కౌంటర్ అధినేత రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక గ్రూపులోకి చేర్చి ఒక వేదిక పైన కలవాలని దృఢ సంకల్పంతో గత నెల 31వ తారీఖున పెనుగొండలోని అమ్మవారి పాదాల చెంత ఆర్యవైశ్య మీడియా సోదరుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అక్కడ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అని నామకరణం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నియోజకవర్గాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవ నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు, రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్ దేవతి భగవత్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, గోగుల శ్రీనివాసరావు, ఓబుల శెట్టి రాధాకృష్ణ దాస్, చెక్క కేశవ గారి ఆదేశాల మేరకు ఆదివారం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలైన బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బద్వేల్ జర్నలిస్ట్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆవిర్భావ సంబరాలలో ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ తినిపించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందు నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో చీదేళ్ల సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, చెవుల జయప్రసాద్, నేలపాటి లక్ష్మీనారాయణ,తల్లం సుధాకర్, మెంటా వెంకట నాగేంద్ర, ప్రసాద్, కొణిజేటి చంద్రశేఖర్, చిదెల్ల వెంకటసుబ్బయ్య, సతీష్, రామకృష్ణ, మోటపోతుల శివకుమార్, అంబటి వెంకట బాలాజీ, బైసాని కిరణ్ కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి




### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ప్రో యాక్టివ్‌గా పని చేయాలని, అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ వంటి సంక్షేమ పథకాల అమలులో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 15 మరియు 16వ తేదీలలో అమరావతిలో జరగబోయే కలెక్టర్ల సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు సంబంధించి అతి ముఖ్యమైన విషయాలపై వివిధ శాఖల జిల్లా అధికారులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు ప్రణాళికలు రూపొందించుకొని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు భావన, కళ్యాణి డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రాములవారి కళ్యాణంలో చమర్తి



### హత్యారాలలో కళ్యాణ మహోత్సవమునకు హాజరైన టిడిపి ఇన్చార్జ్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఆదివారం రాజంపేట నియోజకవర్గం హత్యరాల గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ రాముల వారి దేవాలయం నందు హత్యరాల గ్రామస్తుల ఆహ్వానంమేరకుసీతారాముల కళ్యాణోత్సవమునకు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. స్వాముల వారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాములవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని వారు సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని దుశాల్వా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలోరాజంపేటమార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, టెక్సమో మల్లీ, రాజంపేట రూరల్ ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలీ శివకుమార్,హత్యరాల ఆలయకమిటీసభ్యులుచవన ఈశ్వరయ్య, కొవ్వూరు ఈశ్వరయ్య,రోహిత్, శివ, కృష్ణ, శంకర్, మోహన్, నవీన్, రాజంపేట తెలుగు యువత నాయకులు పాండురాజు, పరశురాం నాయుడు, తేజల ఆనంద్, తదితరులు పాల్గొనడం జరిగినది.





## టిడిపి బలోపేతానికి రామకృష్ణ ఆచారి దంపతుల అవిరాళ కృషి

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ప్రశంసలు – విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా ఎన్నికైనందుకు ఘనసన్మానం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆయన సతీమణి 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసిలు అవిరాళ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఏపీ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా రామకృష్ణ ఆచారిని టిడిపి అధినాయకత్వం నియమించింది.ఈ నేపథ్యంలో ఆదివారం ఎమ్మెల్యేని ఆయన నివాసంలో రామకృష్ణ ఆచారి దంపతులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా రామకృష్ణ ఆచారి దంపతులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంలో రామకృష్ణ ఆచారి దంపతులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని,వారి సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించడం శుభ పరిణామన్నారు.పచ్చిపాల తులసి వరుసగా మూడుసార్లు కౌన్సిలరుగా విజయం సాధించడం ప్రజలతో వారికి ఉన్న అనుబంధానికి నిదర్శనమన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో రామకృష్ణ ఆచారి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు.తనను విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్



డైరెక్టరుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తనకు ఈ పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మరియు సహకరించిన స్థానిక టిడిపి నాయకులు,మిత్రులు శ్రేయోభిలాషులు,20వ వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.సూదిళ్ల సుధాకర్,నవీన్ చౌదరి,బాలు స్వామి,అన్వర్ బాషా,జి.వి.నాయుడు కూటమి నాయకులు రామకృష్ణ ఆచారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### కనకదాస చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పరంధామ గౌడ్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తట్టివారిపల్లి సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి సహకారం,బెంగళూరు రోడ్డులోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆర్టీవో కార్యాలయం వద్ద గల కనకదాస చారిటబుల్ ట్రస్ట్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పరంధామ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని,ఇందులో మనిషికి కళ్లు అతి ముఖ్యమైనవన్నారు. కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాల న్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కళ్ల ఆవశ్యకతను తెలియజేసేందుకు ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిబిరానికి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి ప్రముఖ వైద్యులు హాజరై ప్రజలకు పరీక్షలు నిర్వహించారన్నారు.అవసరమైన వారికి కంటి అద్దాలు,మరికొందరిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.సేవా కార్యక్రమాలలో కనకదాస చారిటబుల్ ట్రస్ట్ ముందు వరుసలో ఉంటుందన్నారు.మా ట్రస్ట్ నందు పలు ఉపాధి అంశాలపై యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతతోందని,భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా కంటి వైద్య శిబిరం సహాయ సహకారాలు అందించిన సర్పంచ్ సిద్దల దీప వేమారెడ్డి,ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## బైక్ బోల్తాలో ఇద్దరికీ తీవ్రగా గాయాలు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం, దిగువపల్లి గ్రామం సమీపంలో ఆదివారం జరిగిన బైక్ బోల్తా ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం వెంటనే పుల్లంపేట పోలీసులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని 108కు సమాచారం అందించి. గాయపడిన ఇద్దరు శ్రీరాముల పేట మిట్ట వాసులుగా శివ.మణి గుర్తించిఇద్దరినీ వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒక పరిస్థితి ఆందోళన కరంగా ఉండటం వలన తిరుపతికి తరలించారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** శనివారం జన్మదినాన్ని పురస్కరించుకుని వైయస్సార్సీపి ముస్లిం మైనార్టీ యువ నాయకులు ఇర్ఫాన్ నవాబ్ కుమార్తెల పుట్టినరోజు సందర్భంగా అనివార్య కారణాల దృష్ట్యా హాజరు కాలేకపోవడంతో అభిమానాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదివారం సాయంత్రం రాఘవరాజు పురం నందు వారి స్వగృహానికి వెళ్లి చిన్నారులను ఆశీర్వదించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొండం రాజేంద్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

